

నవతెలంగాణ

## డిపో మేనేజర్‌తో విద్యార్థుల సమావేశం



నవతెలంగాణ - మంథని : మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి తహెర్ హుస్సేన్, విద్యార్థులతో కలిసి తమ రవాణా ఇబ్బందులను మంథని డిపో మేనేజర్ శ్రీనివాస్‌కు వివరించారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి తాడిచర్ల, సందరెల్లి, దామెరకుంట, ఖానాపూర్ మొదలగు రూట్లలో సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

వార్త

## డిగ్రీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలి

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ ద్వార ప్రత్యేకంగా బస్సులు నడిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ డిఎం శ్రీనివాస్‌ను కోరారు. శుక్రవారం మంథనిలోని రాజగృహాలో డిఎం, ప్రిన్స్‌పాల్, విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రావటానికి విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వివిధ గ్రామాల నుండి బస్సులు నడిపించే విధంగా చూడాలని ఆమె కోరారు. వెంటనే స్పందించిన డిఎం శ్రీనివాస్ మంథని డిపో పరిధిలోని సందరెల్లి, దామెరకుంట, ఖానాపూర్ మొదలైన రూట్లలో బస్సులు నడిపించటానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోడిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎండి తాహెర్‌తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

Date: 03/12/2022, Edition: karimnagar(Karimnagar dist), Page: 4
Source : https://epaper.vaartha.com/

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

## విద్యార్థులకు రవాణా సౌకర్యం

**మంథని రూరల్, డిసెంబర్ 2 (ప్రభన్యూస్):** విద్యార్థుల సౌకర్యార్థ కోసం రవాణా సౌకర్యాన్ని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కల్పించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహలో మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మల్లేపల్లి)లోని విద్యార్థులు కళాశాలకు రావడానికి గ్రామీణ ప్రాంతాలకు సమయానుకూలంగా రవాణా సౌకర్యం లేదని ప్రిన్సిపల్ తాహేర్ హుస్సేన్ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజను కలిసి విన్నవించారు. వెంటనే స్పందించి ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్‌తో సమావేశమై విద్యార్థుల సౌకర్యార్థం రవాణా ఏర్పాటు చేయాలని కోరగా, డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి విద్యార్థులకు అనుగుణంగా ప్రమాణ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ తాహేర్ హుస్సేన్ విద్యార్థుల తరఫున మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజకు కృతజ్ఞతలు తెలిపారు.